
విశాలాంధ్ర
అనకాపల్లి
పేజి నెం. 6
శనివారం 6, ఏప్రిల్, 2024

బాబూ జగ్జీవన్ రామ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం: ప్రతిఒక్కరూ బాబూ జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను దళిత హక్కుల పోరాట సమితి, సామాజిక హక్కులు వేదిక, సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ అతి చిన్న వయసులోనే రాజకీయాలలో ప్రవేశించి ఆధునిక భారతదేశ నిర్మాణానికి విశేష మైన కృషి చేశారని అన్నారు. వివిధ మంత్రి పదవులు చాలా సమర్థవంతంగా నిర్వహించి ప్రత్యేక మైన ముద్ర వేసుకు న్నారని కొనియాడారు. సమ సమాజ నిర్మాణం కోసం బాబూ జగ్జీవన్ స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. డీహెచ్‌పీఎస్ అనకాపల్లి జిల్లా గౌరవాధ్యక్షులు డీసీహెచ్ రాజుబాబు మాట్లాడుతూ అసమానతలతో కూడిన భారతదేశంలో మార్పులు తీసుకురావటానికి కృషి చేసిన వారిలో జగ్జీవన్ రామ్ ఒకరన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక హక్కుల వేదిక నాయకులు రాము నాయుడు, గురుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులుపాల్గొన్నారు.

గొలుగొండ: గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు భారత మాజీ ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ చిటికీల తారక వేణుగోపాల్, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిటికెల భాస్కర్నాయుడు, అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు మేజర్ పంచాయతీ ఏఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గజ్జలపు సత్యనారాయణ, కుందూరు శివ, కుందూరు అప్పారావు పాల్గొన్నారు.

పాయకరావుపేట: భారత మాజీ ఉప ప్రధాని, దళితుల ఆశాజ్యోతి, దివంగత డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు మండలంలోని గుంటపల్లి గ్రామంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గెడ్డం ఆకాష్, పల్లి దుర్గారావు, కే.దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో

భారత మాజీ ఉప ప్రధాని, దళితుల ఆశాజ్యోతి, దివంగత డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, చింతకాయల రాంబాబు, జూరెడ్డి ప్రసాద్, గంపల చినరాజు, సూరా సుబ్రహ్మణ్యం, గుల్ల నాగరాజు, చిరుకూరి పేర్రాజు, పెదిరెడ్డి నాగ వెంకట రమణ, వేములపూడి అప్పారావు, తాటిపాక లోవరాజు, పల్ల ప్రసాద్, ముంజులూరు దుర్గాప్రసాద్, దువ్వ శ్రీనివాస్, అనిశెట్టి వెంకట సూరి, బంగారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: స్వాతంత్ర్య సమరయోధుడు సమతా వాది బాబు జగ్జీవన్ రామ్ దేశం గర్వించదగ్గ వ్యక్తి అని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జ్యోతి వెలిగించి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా దేశానికి సేవలు అందించారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారని 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని తెలిపారు. గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని, 1946లో జవహర్ లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, సాంఘిక సంక్షేమ శాఖ ఏడి అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం జగ్జీవన్ రామ్ జయంతిని తహశీల్దార్ మురళీమోహన్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శంకర్రావు, సర్వేయర్ శ్రీరామమూర్తి, ఆర్ఐ జట్టి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

రామానాయుడుకు టికెట్ కేటాయించాలి

విశాలాంధ్ర - చీడికాడ: టీడీపీ అధిష్టానం పునరాలోచించి మాడుగుల ఎమ్మెల్యే టికెట్ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడుకు కేటాయించాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బది తాతారావు అన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం గ్రామంలో భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు బాబూ షూరిటీ భవిష్యత్ గ్యారంటీ వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి రామానాయుడు అన్నారు. ఆయనకు టికెట్ కేటాయిస్తే గెలిపించి చంద్రబాబునాయుడుకు బహుమతిగా ఇస్తామన్నారు. ఆయనకు టికెట్ కేటాయించకపోతే సర్పంచులు, ఎంపిటిసి పార్టీ పదవులకు రాజీనామాలు చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో గండి మునలినాయుడు, పంచాద దాలినాయుడు, గౌరీపట్టపు నానాజీ, కొల్లి సూరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమాంబ అమ్మవారి ఆలయం ప్రారంభం

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండలం వెన్నెలపాలెంలో దుర్గమాంబ అమ్మవారి ఆలయం ప్రారంభోత్సవ వేడుకలు శుక్రవారం అతివైభవంగా జరిగాయి. సర్పంచ్ వెన్నెల అప్పారావు, గ్రామ పెద్దల అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక నాయ కులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అమ్మవారి తీర్థ ప్రసా దాలు స్వీకరించారు. ఈ సంధర్భంగా నాయ కులు కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల

వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, వైసీపీ నాయ కులు గండి రవి, చల్లా కనకారావు, పైల సత్య నారాయణ, వెన్నెల సన్యాసిరావు, వెన్నెల సిం హాద్రి, మల్లు నాయుడుపాలెం సర్పంచ్ బోని నాయుడు, ఎడ్ల నాయుడు, దాడి ఉమా, మాస వరపు ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

అధికారులపై సీఎం రమేష్ ఓవరాక్షన్

దీని వెనుక ఆంతర్యం ఏమిటో...
ఫ్యాక్షన్ రాజకీయాలకు అనకాపల్లిలో తెర లేపినట్లేనా...?
బుజ్జి బాబు ట్రేడర్స్‌లో ఏం జరుగుతోంది....
అధికారులు తనిఖీ చేస్తే అంత ఉలిక్కిపాటు దేనికి...

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి (చోడవరం): ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వ ఆదాయానికి భారీ స్థాయిలో గండి కొట్టి (జీఎస్టి ఎగ్గొట్టి) అక్రమ వ్యాపారం చేస్తున్నారని ఫిర్యాదుతో డీఆర్ఏ అధికారులు జిల్లాలోని చోడవరం మండలం గాంధీ గ్రామంలో బుచ్చిబాబు ట్రేడర్స్‌లో తనిఖీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఫిర్యాదులు, తనిఖీలు సర్వసాధారణంగా జరుగుతూ ఉం టాయి... అది అందరికీ తెలిసిన విషయమే... కానీ కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ మాత్రం తనిఖీ అధికారుల వద్దకు వెళ్లి సృష్టించిన హంగామా, చేసిన వీరంగం చూస్తే ఇంతకీ బుచ్చిబాబు ట్రేడర్స్‌లో ఏం జరుగుతుంది....? అధికారులు తనిఖీలు చేస్తే సీఎం రమేష్, కూటమి బ్యాచ్‌కు ఎందుకంత భయం... ఎందుకా ఉలిక్కిపాటు అనే అనుమానాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి.

కడపలో ఫ్యాక్షన్ రాజకీయాలకు, రౌడీయిజానికి బాగా అలవాటు పడ్డ సీఎం రమేష్ అనకాపల్లి జిల్లాలో తన ఫ్యాక్షన్ రాజకీయాలను చూపించి జనాలను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడా...? ప్రశాంతంగా ఉండే అనకాపల్లి జిల్లాలో ఇలాంటి ఫ్యాక్షన్ రాజకీయ నాయకులను జనం విశ్వసిస్తారా...? అనే ప్రశ్నలు అందరి మదిలో మెదులుతున్నాయి. గతంలో విశాఖ ఎంపీ అభ్యర్థిగా వైసీపీ తరపున పోటీ చేసిన విజయమ్మను గెలిపిస్తే విశాఖకు కడప ఫ్యాక్షనిస్టులు వచ్చేస్తారని విశాఖ ఫ్యాక్షనిస్టుల అడ్డాగా మారిపోతుందని అనేక ఆరోపణలు చేసిన కూటమి పార్టీలు నేడు అదే జిల్లాకు చెందిన సీఎం రమేష్‌ను కూటమి ఎంపీ అభ్యర్థిగా అనకాపల్లి బరిలో నిలిపి కడప ఫ్యాక్షనిస్టులకు అనకాపల్లిని అడ్డగా మార్చబోతున్నారా...? అనే అనుమానాలు జిల్లా ప్రజలలో నెల కొన్నాయి. చోడవరంలో జరిగిన సంఘటన చూస్తే బరితెగించి, దౌర్జన్యంగా అధికారులను భయపించడమే కాకుండా, వారి వద్ద ఉన్న ముఖ్యమైన ఫైల్స్ సైతం సీఎం రమేష్ పట్టుకెళ్ళిపోవడం చూస్తే ఏ స్థాయిలో ఫ్యాక్షన్ రాజకీ యాలకు తెర లేపారో అర్థమవుతుంది. బుచ్చిబాబు ట్రేడర్స్‌లో తనిఖీలు నిర్వహిస్తే కూటమి పార్టీలు ఎందుకంత స్థాయిలో ఉలిక్కిపడ్డాయి అనే విషయంపై ఎన్నికల కమిషన్ సైతము ప్రత్యేక దృష్టిసారించి నిజా నిజాలను వెలికి తీయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - కే.కోటపాడు: రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, సంక్షేమాన్ని, అభివృద్ధిని సమాంతరంగా అందిస్తూ జనరంజక పాలన సాగించే జననేత నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేద్దామని టీడీపీ, బీజేపీ, జనసేన మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పైలా ప్రసాదరావు అన్నారు. శుక్రవారం మండలంలోని చౌడువాడ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లా డుతూ చంద్రబాబు సిఎం కాగానే 50ఏళ్ళు నిండిన బీసీలకు పెన్షన్ ఇవ్వను న్నట్లు తెలిపారు. బీజేపీ నుంచి కూటమి అభ్యర్థిగా సిఎం రమేష్ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయడం మన జిల్లా ప్రజల అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

త్యాగనిరతి గల సిఎం రమేష్‌ను ఎంపీగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సైకిల్ గుర్తుపై తనకు, కమలం గుర్తుపై సిఎం రమేష్‌కు ఓట్లు వేసి గెలిపించాలని ప్రసాదరావు అభ్యర్థించారు. ఈ సమావేశంలో అనకాపల్లి ఎంపి అభ్యర్థి సోదరుడు సిఎం సురేష్ మాట్లా డుతూ అధికారంలోకి రాగానే యువతకు ఉద్యోగం మహిళలకు అండగా ఉంటామన్నారు. సభలో జనసేన పార్టీ మాడుగుల నియోజకవర్గం ఇన్‌చార్జి రాయపురెడ్డి కృష్ణ, టీడీపీ పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, చౌడువాడ సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, బీజేపీ మండల అధ్యక్షులు కొట్టన ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సుందరపు గెలుపునకు కృషి చేయాలి

విశాలంధ్ర - అచ్యుతాపురం: జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పూడిమడక గ్రామంలో జనసేన పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మేరుగు ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం పూడిమడక గ్రామంలో మేరుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌ను గెలిపించ దానికి కృషి చేయాలన్నారు. రానున్న రోజులలో కూటమి పార్టీ సభ్యులను కలుపుకొని అందరూ కలిసికట్టుగా పనిచేసి పూడిమడక గ్రామం నుంచి భారీ మెజార్టీ ఇవ్వడానికి పని చేయాలన్నారు. గ్రామంలో ఉన్న పలు సమస్యల పరిష్కారం కావాలంటే ఖచ్చితంగా కూటమి అభ్యర్థి గెలవాలని, జనసైనికులు ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కారి నూక రాజు, కాశీ రమణ, బొంగు నాగేష్, రాజేష్, ధోని చంటి, దేవుడు పాల్గొన్నారు.

అడ్డురోడ్డులో వైసీపీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో ముఖ్య వ్యాపార కేంద్రమైన అడ్డు రోడ్డులో వైసీపీ మండల కార్యాలయాన్ని అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్మో హనరెడ్డి పేదలకు చేసిన సేవలే అతన్ని మళ్లీ గెలిపిస్తాయ న్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు, వైసీపీ సీనియర్ నాయకుడు వీసం రామకృష్ణ, వైసీపీ మండల అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, ఎంపీపీ కోన లోవ లక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదకుమారి, వైసీపీ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు మాతా గురునాథ రావు, వైసీపీ నాయకులు శ్రీపతిరాజు, మధు వర్మ, అద్దేపల్లి నూకినాయుడు, రాము రాజు, అల్లాడ నాగరాజు, హనుమంతరావు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులతో ధర్మశ్రీ ఇష్టా గోష్టి

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మండలం గోవాడ గ్రామంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, చోడవరం వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ నియోజకవర్గం పరిశీలకుడు కాశీ విశ్వనాథంతో కలిసి భవన నిర్మాణ కార్మికులతో ఇష్టా గోష్టి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీని గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సంక్షేమానికి, ప్రజా సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో చర్యలు చేపట్టారని, ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చారని చెప్పారు. గోవాడ గ్రామంలో అనేక మందికి ప్రభుత్వపరంగా న్యాయం జరిగిందని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అన్ని వర్గాలకు న్యాయం చేశారని మరల ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కాబట్టి ప్రతి ఒక్కరు పెద్ద మనసుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అలాగే పార్లమెంటు అభ్యర్థిని కూడా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన కార్మికులు ధర్మశ్రీకి సంఘీభావం తెలుపుతూ తప్పకుండా పార్టీ విజయానికి కృషి చేస్తామని మరల మీరే మా ఎమ్మెల్యే అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యరావు, ఓరుగంటి నెహ్రూ, వేచలపు ప్రకాష్ కార్మిక సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టును ఎస్పీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - సబ్బవరం (అనకాపల్లి): జిల్లాలోని పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలంలో ఏర్పాటు చేసిన ఎన్నికలకు సంబంధించి సబ్బవరం టోల్ గేట్ వద్ద ఉన్న మర్రిపాలెం పోలీస్ చెక్ పోస్టును జిల్లా ఎస్పీ కె.వి మురలీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేసి, స్వయంగా వాహన తనిఖీలు పర్య వేక్షించారు. కేంద్ర పోలీస్ బలగాలు జిల్లా పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, వాహన తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. అక్రమ మద్యం, నాటు సారా, గంజాయి రవాణా అరికట్టాలని, నగదు , ఉచితాలు పంపిణీ నిరోధించాలని, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.

ఎన్నికల నియమావళిపై సమీక్ష

విశాలాంధ్ర - ఎలమంచిలి: ఎన్నికల నియమావళి, నిర్వహణపై శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎలమంచిలి రిటర్నింగ్ అధికారి మనోరమ నియోజకవర్గంలోని బిఎల్వోలు, సెక్టర్, రూట్ అధికారులకు పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలలో అధికారులు నిర్వహించాల్సిన బాధ్యతలపై వివరించారు. కార్యక్రమంలో నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

ఒడిస్సా రాష్ట్రం పూరీలో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - పాయకరావు పేట: రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కంబాల జోగులుకు ఓటు వేసి గెలిపించాలని ఒడిస్సా రాష్ట్రంలోని పూరిలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కంబాల జోగులును అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కొవిరి ప్రసన్న, చేపల రమణ, బెనుగు ఈశ్వరరావు, కోనాడ రాజు, వాసుపిల్లి దేవుడు, చేపల నానాజీ, లోకనాథ్, సురాడ జగన్నాధం, గోసల జాషువ తదితరులు పాల్గొన్నారు.

మామిడిపాలెంలో ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండల బీజేపీ నాయకులు శుక్రవారం మామిడిపాలెం గ్రామంలో డోర్ టు డోర్ నిర్వహించి ప్రధాన మోడీ ప్రవేశపెడుతున్న పథకాల గూర్చి వివరించారు. అనకావల్లి జిల్లా ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్‌కి కమలం పువ్వుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న చింతకాయల అయ్యన్నపాత్రుడుకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అడిగర్ల రాంబాబు, మర్రి నాయుడు, అనకాపల్లి ఆంజనేయులు మూర్తి పాల్గొన్నారు.

కూటమి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - పాయకరావుపేట: రానున్న ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌లకు ఓటు వేసి గెలిపించాలని టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో పట్టణంలోని 6వ వార్డులో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మలిపెద్ది వెంకటరమణ, కసింకోట సత్తిబాబు, సూర సుబ్రహ్మణ్యం, చిరుకూరి పేర్రాజు, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, రాజాన ఆది, దువ్వ శ్రీనివాస్, బోడపాటి శ్రీను, పెదిరెడ్డి ఈశ్వరరావు, కువల కుమార్, పల్లా ప్రసాద్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి హెరిటేజ్ శేషు విరాళం

విశాలంధ్ర - అచ్యుతాపురం: శ్రీ సీతారాముల నూతన ఆలయ నిర్మాణానికి హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు రూ.10016 విరాళం అందజేశారు. రాంబిల్లి మండలం వెంకటాపురం గ్రామంలో శ్రీ సీతారాముల నూతన ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఆయన తన సొంత నిధులతో పదివేల పదహారు రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిల్లాడి తాతబ్బాయి, ఉపసర్పంచ్ చీర మహాలక్ష్మి నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని పాల్మాన్ పేట, కొర్లయ్య పేట గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ చిక్కాల రామారావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ధనిశెట్టి బాబూరావు, ఇసరపు తాతారావు, కోడా కోటేశ్వరరావు, చోడిపల్లి శ్రీనివాసరావు, యజ్జల సత్యనారాయణ, చేపల దేవుడు, పిరమాళ్ళ సత్యనారాయణ, హరి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం పట్టణంలో కంబాల జోగులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి వైసిపి హయాంలో అమలు జరిగిన పథకాలు చూసి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిఎస్టి అధికారులపై సీఎం రమేష్ పెత్తనం ఏంటి ..?

- దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది రమేష్ తీరు
- బుచ్చిబాబు షాపులపై దాడులకు నాకు సంబంధం లేదు
- నాపై నిందలు వేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తా

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ధర్మశ్రీ

విశాలాంధ్ర-చోడవరం: చోడవరంలో ఎన్నడూ కూడా చిరు వ్యాపారులపై గాని పెద్ద వ్యాపారులపై గాని కక్ష సాధింపు చేపట్టలేదని, అన్ని వర్గాల వ్యాపారాలు నిబద్ధత కలిగిన వారని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. ఎమ్మెల్యే కాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల నాలుగవ తేదీన చోడవరం టైల్స్ వ్యాపారి బుచ్చిబాబు షాపుపై జీఎస్టి అధికారులు తనిఖీలు నిర్వహించారని అందుకు తానే కారణం అంటూ సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే కె. ఎస్. ఎన్. ఎస్. రాజు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. టి డి పి కూటమి నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. వ్యాపారులందరూ నాణ్యత గల వ్యాపారాలు చేసుకుంటున్నారని ఏ అధికారి కూడా ఇంతవరకు చోడవరం వ్యాపారుల జోలికి రాలేదన్నారు. కానీ గురువారం జరిగిన పరిణామాలకు తమను బలి చేయడం సరైనది కాదన్నారు. గత ఐదు సంవత్సరాలుగా బుచ్చిబాబు అనే వ్యాపారి టైల్స్ వ్యాపారం చేస్తూ కొట్లాది రూపాయలు సంపాదించారని నాణ్యతలేని టైల్స్ తో వ్యాపారం చేస్తున్నారని వాటిపై ఎన్నో ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఏనాడూ తాము పట్టించుకోలేదన్నారు. వ్యాపారం తో పాటు భూ కబ్జాలకు కూడా పాల్పడ్డారని అయినప్పటికీ తాము పట్టించుకోలేదన్నారు కానీ ఎవరో చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు తనిఖీలు చేస్తే దానికి రాజకీయ రంగు పులిమి చోడవరం మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు అనకాపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తదితరులు అధికారులపై దౌర్జన్యానికి దిగడం ఎంతవరకు సభబని ప్రశ్నించారు. ఇలాంటి వ్యవహారాలు సీఎం రమేష్ కు అలవాటేనని అన్నారు. ఆయా ప్రాంతాల్లో చేస్తున్న దౌర్జన్యాలు ప్రశాంతమైన ఈ ప్రాంతంలో చేయాలనుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికే బ్యాంకులకు టోపీ పెట్టి వందల కోట్ల రూపాయలు అక్రమార్జన చేసిన రమేష్ ఆ డబ్బును ఇప్పుడు ఈ ప్రాంతంలో వెదజల్లి ప్రజలను కొనాలని చూస్తున్నారన్నారు. మరోపక్క తమ అక్రమ ఆర్జన కప్పిపుచ్చుకోవడానికి బిజెపికి వచ్చారని ఆయన అన్నారు. అనకాపల్లి వైసిపి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు చేతిలో సీఎం రమేష్ ఓటమి చవి చూడడం ఖాయమన్నారు. అలాగే అధికారులు ఎవరు ఈరోజు ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గరాని అన్నారు. నేడు అధికారులంతా ఎలక్షన్ కమిషన్ అండర్లో పనిచేస్తున్నారని ఈసీ ఆదేశాల మేరకే దాడులు జరిగి ఉంటాయని అంతే తప్ప తమకు ఎటువంటి ప్రమేయం లేదని చెప్పారు. వ్యాపారి బుచ్చిబాబు ఆయన కుమార్తె పరిధి దాటి మాట్లాడుతున్నారని పిచ్చికుక్కల వాగుతున్నారని మండిపడ్డారు. ధర్మ శ్రీ ఎప్పుడు ధర్మంగానే ఉంటాడని అనవసర మాటలు కట్ట పెట్టాలన్నారు. టైల్స్ లారీలు మూలంగా నర్సయ్యాపేటలో రోడ్లన్నీ చందర వంద్రంగా తయారయ్యాని ఎన్నో ఫిర్యాదులు వచ్చాయని అయినప్పటికీ ఆయనపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని వ్యాపార దృక్పథంతో ఆలోచన చేశానని అలాంటి తనపై నిందారోపణలు చేయడం సరికాదన్నారు. ఒకవేళ బుచ్చిబాబు కుటుంబం తెలుగుదేశం పార్టీలోకి వెళ్లి పోవాలంటే వెళ్లిపోవచ్చుని, వారికి మా పార్టీ సభ్యత్వం కూడా లేదని కానీ దానికి ఇంత రాద్ధాంతం చేయడంలో అర్థం లేదన్నారు. బుచ్చిబాబు తండ్రి చాలా మంచివారిని ఆ కుటుంబంలో ఈ వ్యక్తులు ఈ విధంగా వ్యవహరించడం విచారకరమన్నారు. చోడవరం దేశం అభ్యర్థి కె ఎస్ ఎన్ రాజు కూడా సీఎం రమేష్ తో కలిపి అధికారులపై దౌర్జన్యం దిగడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. గతంలో షుగర్ ఫ్యాక్టరీని అడ్డుపెట్టుకుని చేసిన పనులన్నీ రాజు మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. తాను బుచ్చిబాబు నుంచి ఏదో ఆశిస్తున్నానని చెప్పడంలో అర్థం లేదన్నారు. వాటికి రుజువులు ఏమైనా ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. ఈ మధ్యకాలంలో ఏనాడు కూడా బుచ్చిబాబుతో తాను మాట్లాడలేదని తనకు అవసరమైనప్పుడు టైల్స్ కూడా డబ్బులు ఇచ్చే కొనుగోలు చేసుకున్నానని ఏనాడు ఉచితంగా తీసుకోలేదని వివరించారు. బెదిరింపులకు ఎవరు బెదిరిపోయేది లేదని ధర్మశ్రీ హెచ్చరించారు. ఈ ప్రాంతంలో ఏనాడు లేని రౌడీయిజానికి, దౌర్జన్యాలకు శ్రీకారం చుడుతున్న బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, చోడవరం దేశం అభ్యర్థి కే ఎస్ ఎన్ ఎస్ రాజు పై అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అలాగే తనపై నిందారోపనులు చేసిన సీఎం రమేష్, బుచ్చిబాబు, అతని కుమార్తె పై కూడా పరువు నష్టదావా వేయునున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే తమ న్యాయవాదులను సంప్రదించడం జరిగిందన్నారు. ఇకనైనా ఇలాంటి చెడు సంప్రదాయానికి స్వస్తి పలికాలనీ, ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని కలుషితం చేయవద్దని ఎమ్మెల్యే దేశం బిజెపి అభ్యర్థులకు హితవు పలికారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు చందు రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు డి వెంకట్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పై సత్యారావు, ఓరుగంటి నెహ్రూ, వెచలపు ప్రకాష్, మల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు పై కూలిన కొబ్బరి చెట్టు

విశాలాంధ్ర -యస్. రాయవరం: మండల కేంద్రమైన ఎస్. రాయవరంలో విద్యుత్ వైర్లపై కొబ్బరి చెట్టు కూలిన సంఘటన జరిగింది శుక్రవారం తెల్లవారుజామున గ్రామంలో స్టేట్ బ్యాంక్ సమీపంలో కొబ్బరి చెట్టు ఒక్కసారిగా విద్యుత్ వైర్లపై పడిపోయింది. విషయం తెలుసుకున్న విద్యుత్ లైన్ మైన్ వాసు స్పందించి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. కొబ్బరి చెట్టు వైర్ల పై పడటం వల్ల చెట్టును తొలగించడం తోపాటు స్తంభం మరమ్మతులు చేయడంతో విద్యుత్ సరఫరా మధ్యాహ్నం వరకు నిలిచి పోయింది. అయితే ఈ సంఘటన జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడం సకాలంలో విద్యుత్ అధికారి స్పందించడం తో పెనుప్రమాదం తప్పింది.

ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర -గజపతినగరం: గజపతినగరంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు నివాసంలో శుక్రవారం బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం అసెంబ్లీ కో కన్వీనర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలు పెరగని పోరాటం చేసిన గొప్ప నంఘ సంస్కర్త అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులు గౌరీ బిజెపి నాయకులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యంతరలిస్తున్న వ్యక్తి పై కేసు

విశాలాంధ్ర-భోగాపురం: డెంకాడ మండలము గొండయ్య గ్రామానికి చెందిన ఏర్రింటి కనకయ్య అక్రమ మద్యం తరలిస్తుండగా మహారాజుపేట కూడలి వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతని వద్ద 11 మద్యం విస్కీ బాటిల్స్ (180 ఎంఎల్) సీజ్ చేసి అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడమైనదని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. రవికుమార్ తెలిపారు.

వైసిపి నుండి బిజెపిలోకి భారీ చేరికలు?

విశాలాంధ్ర-గొలుగొండ : గొలుగొండ మండలం లో అధికార వైసిపి పార్టీ నుండి భారతీయ జనతా పార్టీలోకి భారీ ఎత్తున చేరికలు ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. వైసిపి పార్టీలో గ్రామస్థాయి, మండల స్థాయిలో ఉన్న నాయకత్వం తీసుకుంటున్న వంటెద్దు పోకడ నిర్ణయాలతో విరక్తి చెంది బిజెపి పార్టీలోకి చేరుతున్నట్లు తెలిసింది అయితే ఇప్పటివరకు బిజెపిగొలుగొండ మండల పార్టీ అధ్యక్షుడు ఉన్న వ్యక్తిని కొయ్యూరు మండలానికి బదిలీ చేసి కొత్తగా బిజెపిలోకి చేరే మరో వ్యక్తికి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకొనున్నట్లు తెలిసింది వీరు అందరికీ అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎం రమేష్ సమక్షంలో శనివారం నర్సీపట్నం లో ప్రముఖ లాడ్జిలో ఈ చేరుకలుకు ఏర్పాటు చేసినట్లు తెలిసింది. దీంతో గొలుగొండ మండలంలో అధికార వైసీపీ పార్టీకి భారీ షాక్ తగలున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

తాండవ నదిలో మృతి చెందిన కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సాయం

హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మల్లేష్

విశాలాంధ్ర-గొలుగొండ : అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం స్థానిక మల్లవరం పంచాయతీ గ్రామానికి చెందిన గరగల అప్పారావు ఇటీవల తాండవ నదిలోకి రొయ్యలు వేటకు వెళ్లి పడవ బోల్తా పడి మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకునేందుకు హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు ముందుకొచ్చారు ఈ సందర్భంగా అప్పారావు కుటుంబ సభ్యులకు హెల్పింగ్ హాండ్స్ తరఫున 15 వేల రూపాయలు అదేవిధంగా కొంటా బాలకృష్ణ వరలక్ష్మి దంపతులు వారి స్నేహితులు మరో నాలుగు వేల రూపాయలు అందజేశారు ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు టి మల్లేష్ మాట్లాడుతూ ముగ్గురు ఆడపిల్లలు తోను భార్య తల్లిదండ్రులను చేపల వేటకు వెళ్లి వచ్చే అరకొర డబ్బులతో కుటుంబాన్ని పోషించుకునే వ్యక్తి అకస్మాత్తుగా నదిలో నాటు పడవ బోల్తా పడి మృతి చెందిన విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొని హెల్పింగ్ హాండ్స్ ద్వారా ఆ కుటుంబానికి ఎంతో కొంత ఆర్థిక ఆర్థిక సహాయం చేయాలని సంకల్పంతో ఆ కుటుంబాన్ని కొంతమేర ఆదుకోవడం జరిగిందన్నారు ఇంటి యజమాని దూరమైనప్పుడు ఇంటిల్లపాది కుటుంబ సభ్యులు పడే బాధలు వర్ణనాతీతం అని ఇలాంటి కష్టం మరి ఎవరికి రాకూడదని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సన్యాసిరావు, రామరాజు ,నూకరాజు, తిరుపతి బాబు ,హరిదేవ్, లక్ష్మణ్ ,కొంటా బాలకృష్ణ, రాజేషు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

చోడవరం లో ఏరులై పారుతున్న చీప్ లిక్కర్, నాటు సారా, గంజాయి

పట్టుకున్నది ఈతకాయంత .. పోతున్నది, కాపు కాస్తున్నది తాటికాయంత..

- మొద్దునిద్రలో ఎక్సైజ్, ఎన్ఫోర్స్‌మెంట్...

గ్రామాల్లో వాలంటీర్లు, చోటా నేతలు, బంధువుల ఇళ్లలో చీప్ లిక్కర్, నాటుసారా, గంజాయి

విశాలాంధ్ర-చోడవరం (అనకాపల్లి జిల్లా) : అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణం, పరిసర ప్రాంతాల్లో నిషేధిత నాటు సారా, గంజాయి, చీప్ లిక్కర్ ఏరులై పారుతోంది. తూతూ మంత్రంగా ఈత కాయంత పట్టుకుంటున్న పోలీసు అధికారులు, బహిరంగ మార్కెట్లో, గ్రామాల్లో పోతున్నది, కాపుకాస్తున్నది తాటికాయంత అయినప్పటికీ ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు చూసి చూడనట్టు మొద్దు నిద్ర నటిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చోడవరం - చీడికాడ రోడ్డు, లక్ష్మీపురం, అన్నవరం, పేట, దామునాపల్లి, గౌరీపట్నం, అంకుపాలెం, భోగాపురం ముద్దుర్తి తదితర గ్రామాల్లో చోటా నేతలు బంధువుల ఇళ్లలో భారీగా మద్యం, మత్తు పదార్థాల నిల్వలు ఉన్నట్లు అక్కడి స్థానికులు, ప్రజా సంఘాలు వారు ఆరోపిస్తున్నారు. రాజకీయ పాలకుల దుష్ట నయవంచనకు గురికాని సమయంలోనైనా ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో తమ విధి నిర్వహిస్తే, సార్వత్రిక ఎన్నికల లోపునైనను ప్రజాస్వామ్యాన్ని రక్షించిన వారు అవుతారని మహిళా, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

నిషేధిత నాటు సారా పట్టుకున్న పోలీసులు...

విశాలాంధ్ర-చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణం, పరిసర ప్రాంతాల్లో నిషేధిత నాటు సారా ఏరులై పారుతోంది. స్థానిక కోటవీధిలో ఉన్న నౌడు వెంకట్రావు ఇంటి దగ్గర తరలించడానికి సిద్ధంగా ఉన్న నిషేధిత నాటు సారా 21 లీటర్ల 500 మిల్లీ లీటర్లు కలిగివున్న చోడవరం గ్రామానికి చెందిన నౌడు వెంకట్రావును అదుపులోకి తీసుకున్నారు. చోడవరం స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ డి. శేఖరం, పోలీస్ సిబ్బంది అతనిని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి సంబంధిత రికార్డులతో రిమాండ్ నిమిత్తం కోర్టుకి తరలించారు.

రూ.100 కోట్లతో తోటపల్లి కాలువని అందిస్తాం

ఎన్డీఏ కూటమి అభ్యర్థి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రభుత్వం ఏర్పాటు అయిన మరుచోటి నెల లోనే 100 కోట్ల ఏంటో తోటపల్లి ప్రాజెక్టుని పూర్తిచేసి ఈ ప్రాంతంలో అన్ని ప్రాంతాలకు నిత్యము సాగు త్రాగునీరుకి ఇబ్బంది లేకుండా చూస్తామని కూటమి అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు అన్నారు. గురువారం స్థానిక రాధా మాధవ ఫంక్షన్ హాల్ నందు జరిగిన చీపురుపల్లి మండల కార్యకర్తలు తెలుగుదేశం బిజెపి జనసేన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు ఏ ఒక్కరూ లుంగీ లేదని ఆయన నొక్కి వక్కాణించారు. రాష్ట్రంలో మద్యాన్ని పూర్తిగా నిర్మూలిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత దానిరకపుమందును కల్తీ రకమందునే అధిక ధరలకు విక్రయించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన అన్నారు అక్రమ మధ్యము కల్తీ మధ్యము వలన 1,50,000 కోట్లు రూపాయలు దోచుకున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కిమిడి రామ్ మల్లిక నాయుడు పాట్ల సుధాకర్ రావు రౌతు కామ నాయుడు దన్నాన రామచంద్ర రావు ఎలకల అప్పారావు నాయుడు. మహంతా అప్పలనాయుడు రౌడీ నాగరాజు తాడే సన్యాసి నాయుడు వెన్నె సన్యాసినాయుడు రాంబాబు సేనాపతి శ్రీనివాసరావు తదితరులుపాల్గొన్నారు

జిల్లా పోలీస్ కార్యాలయంలో డా.బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: భారత మాజీ ఉపప్రధాని డా.బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ , పోలీస్ అధికారులు బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ. నేటి తరానికి బాబూ జగ్జీవన్ రామ్ ఆదర్శనీయుడని, అణగారిన వర్గాలు వివక్షకు గురవుతున్న తరుణంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిస్వార్ధపోరాటాలతో ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అంటరానితనం వంటి అనేక సాంఘిక దురాచారాలను రూపుమపటంలో తన వంతు కృషి చేశారన్నారు. భారత రాజ్యాంగంలో సామాజిక న్యాయం అనే అంశాన్ని పొందుపరచడంలో ప్రముఖ పాత్ర పోషించారని, స్వాతంత్ర్య సమరయోధుడిగా,మంచి ప్రజా నాయకుడిగా, రాజనీతిజ్ఞుడిగా, పరిపాలనదక్షుడిగా, మన్ననలు అందుకున్న మహనీయుని ఆదర్శాలను పాటిస్తూ సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ ఆధ్వర్యంలో....

గవరపాలెం అరుంధతి నగర్ లో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు అనకాపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ బిశెట్టి సత్యవతి పాల్గొని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, ఎంపీ డాక్టర్ బిశెట్టి సత్యవతి మాట్లాడుతూ. భారతదేశ ముద్దుబిడ్డ భారతదేశ ఉప ప్రధానిగా దేశానికి విశేషా సేవలు అందించిన స్వతంత్ర సమరయోధులు బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించమని అన్నారు. ప్రపంచంలోనే 50 సంవత్సరాలు సుదీర్ఘ పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించిన ఏకైక నాయకుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీలా రాంబాబు, కొణతాల భాస్కరరావు, మందపాటి జానకిరామరాజు, కొణతాల మురళీకృష్ణ, జాజుల రమేష్, గొల్లవిల్లి శ్రీనివాస్, డాక్టర్ కాండ్రేగుల యశ్వంత్, వలక రవి, ఆళ్ల నాగేశ్వరరావు, వేగి త్రినాథ్, దాడి నారాయణరావు, పెట్ల నాగేశ్వరరావు పరదేశి నాయుడు హేమ శంకర్ రాజు శంకర్ విశ్వేశ్వరరావు సన్యాసిరావు, అరుంధతి నగర్ నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే వెనుకబడిన వర్గాల అభివృద్ధి

డివిఎంసి సభ్యులు రేబాక మధుబాబు

మండలంలో తుమ్మపాల ఇందిరా కాలనీ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డివిఎంసి సభ్యులు రేబాక మధుబాబు మాట్లాడుతూ. స్వతంత్ర సమర యోధుడు, భారత దేశ ఉప ప్రధాని సమాజం లో అణగారినవర్గాల అభివృద్ధి కొరకు అలుపెరగని కృషి చేసిన

గొప్ప సంఘ సంస్కర్త , సమ సమాజ స్థాపనకు కృషి చేసిన సమతా వాది దళిత ఆశాజ్యోతి అని ఆయన ఆశయాలు మనం ఐక్యతతో సాధించుకోవాలని ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యకై ముందడుగు వేయాలని 75 ఏళ్ల గడుస్తున్న ఇంకా సమాజంలో వివక్షత ఉందని రాజకీయాలని కుల ప్రాతిపదికన నడుస్తున్నాయని రాజ్యాంగ విలువలకు విలువలకు తోట్లుపొడుస్తున్నాయని ఎవరైతే విద్యా వైద్యం వైపు చూస్తారో వారికే పట్టం కట్టాలని వెనుకబడిన వర్గాలని అభివృద్ధి చేస్తామని దళితులు ఉన్న అభ్యుదయ భావాల వైపు ముందుకు తీసుకెళ్తామని ఏ చర్యలు తీసుకుంటున్నారో మేనిఫెస్టోలో చేర్చాలని పథకాల వల్ల దళితుల అభివృద్ధి చెందరని అనకాపల్లి జిల్లాకి మరి ముఖ్యంగా అనకాపల్లి ముఖ్య కేంద్రంలో అంబేద్కర్ భవనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజీవన్ రావ్ వారి విగ్రహాలు మరియు గ్రంథాలయం కావాలని కలెక్టర్ ముందు ఉంచామని త్వరలో కలెక్టర్ రవి పటాన్ శెట్టి చర్యలు తీసుకొని త్వరలో భవనం మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తామని మినిట్స్ లో కూడా చేర్చడం జరిగిందని తెలియపరిచారు నాయకుల ముందుకు మేనిఫెస్టోతో మనం ముందుకు వెళ్లాలని వారికే మనం సహాయ సహకారాలు అందించాలని మన ఓటు హక్కును వినియోగించాలని కోరారు ఈ కార్యక్రమంలో కట్టుమురి చిన్నారవు, వెలుసురి శ్రీనివాసరావు, ఒదురీ రమణ, కట్టుమురి రాజు, కట్టుమురి నుకప్పారావు వంగలపూడి శంకరరావు, బంగారి రేవంత, కండెల సంతోష్, వెలుసురి శేఖర్, తాడి ప్రకాష్, ఒదురీ గోపి, రేబాక ఇంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చోడవరం : అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లక్కవరం గ్రామంలో అరుంధతి సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా డాక్టర్ బాబూ జగజీవన్ రావ్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్మిక శాఖ, న్యాయ శాఖ, తంతి తపాలా శాఖ, వ్యవసాయ, రైల్వే శాఖ మంత్రిగా పలు ఉన్నత పదవులు అలంకరించిన స్వర్గీయ జగ్జీవన్ రావ్ ఆదర్శప్రాయంగా ఉండేవారని వక్తలు తెలిపారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముర్త శ్రీనివాసరావు, సంఘం జిల్లా సీనియర్ నాయకులు కండెల్లి వెంకట్రావు మాస్టారు, యర్రవరపు పైడ్రాజు, యర్రవరపు నాగప్పరావు. యర్రవరపు లింగాలు, ఎర్రవరపు సూర్యనారాయణ, ఎత్తుల వెంకట అప్పారావు, ఎర్రవరపు చంద్రావు, పెదమట్ల శివాజీ గణేష్, కోరుబల్లి ఏసేపు, ఎర్రవరపు నవీన్, ప్రకాష్, వర్ధన్, ఎత్తుల ప్రసాదు, మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని దివంగత నేత బాబూ జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పందులు ఈగలు దోమలు చెరకుండా చర్యలు తీసుకోండి సారు..

విశాలాంధ్ర-రాజాం : రాజాం మునిసిపాలిటీ పరిధి వస్త్రపురి కాలనీలో ఇల్లు మధ్యన కాలి స్తలం లో డ్రైనేజీ మురికి నీరు చేరడం తో ఆ ప్రాంతంలో పందులు, ఈగలు, దోమలు చేరి దుర్గంధం వాసనతో ఆ ప్రాతమంతా కంపు కొట్టడంతో ఆ ప్రాంతం వాసులు అంటు రోగాలకు గురవుతామోనని భయాందోళనకు గురవుతున్నారు. గతంలో మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నా తుతు మంత్రంగా బ్లీచింగ్ పౌడర్ చల్లి చేతులు దులుపుకున్నారు. అధికారులు ఎప్పటికైనా ఆ ఖాళీ స్థలంలో నీరు నిల్వ లేకుండా తగు చర్యలు తీసుకుంటారని స్థానికులు కోరుచున్నారు.

వైసీపీలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర -యస్.రాయవరం: మండలంలోయం కొరుప్రోలు గ్రామానికి చెందిన పలువురు టిడిపి కార్యకర్తలు వైసిపి లోకి చేశారు. అడ్డరోడ్డు పార్టీ కార్యాలయంలో మండల వైసీపీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, కొరుప్రోలు పీఏసీఎస్ అధ్యక్షుడు రాముురాజు, ఎంపీటీసీ లక్ష్మి, వైసీపీ నాయకులు మధువర్మ, కొరా జగదీష్, కోరెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర -యస్.రాయవరం: మండలంలో పెద ఉప్పలం గ్రామానికి చెందిన పలువురు టీడీపీలోకి చేరారు. వైసీపీకి చెందిన కార్యకర్తలు పాయకరావు పేట నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థిని వంగలపూడి అనిత సమక్షంలో టీడీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, సీనియర్ నాయకులు తన్నీరు ఎర్రకయ్య, చల్లపల్లి దత్తుడు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర -వరవాద ; అంటరా నితనం, కులనిర్మూలనకు విశేష కృషిచేసిన సమతావాది బాబు జగ్జీవన రామ్ అని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ అన్నారు. పరవాడ ఎస్సీకాలనీలో శుక్రవారం నిర్వహించిన బాబు జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడారు. ఉప ప్రధానిగా, రైల్వే మంత్రిగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి.. సమాజ స్థాపనకు ఆయన ఎనలేని కృషి చేసారన్నారు. నేటి యువత ఆయన్ను ఆధర్శంగా తీసుకోవాలని గనిశెట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు జె.రామలక్ష్మి, ఎం.కొండమ్మ, ఎం.అనిత, కె.హేమలత, కె.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అజెండా అభివృద్ధే

ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లా కేంద్రంలోని దిబ్బవీధి శ్రీ సీతారామ దేవస్థానం కొబ్బరి తోటలో శుక్రవారం ఉదయం జరిగిన కాఫీ విత్ కేడర్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ, బీజేపీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ తనయుడు రిత్విక్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మళ్ల సురేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాత 18, 19, 27 వార్డులకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు వారి వారి సమస్యలను అభ్యర్థి కొణతాలకు, రమేష్ తనయుడు రిత్విక్‌కు విన్నవించుకున్నారు. మూడు వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యలపై కొణతాల రామకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ వార్డుల్లో ఉన్న సమస్యలపై ఖచ్చితంగా దృష్టి సారించి పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. అలాగే వార్డుల్లో ఉన్న సీతారామ దేవస్థానం కొబ్బరి తోటలో కళ్యాణ మండపం జగన్నాథ స్వామి దేవాలయం పునర్నిర్మాణానికి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్థానిక కార్యకర్తలు, నాయకులతో చర్చించి అభివృద్ధి చేసే దిశలో ముందడుగు వేద్దామని అన్నారు. ఈ అభివృద్ధిని మనం సాధించుకోవాలంటే కచ్చితంగా జనసేన గ్లాస్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. రిత్విక్ మాట్లాడుతూ సీఎం రమేష్ ఎవరో మీకు తెలుసా అంటూ చెమక్కులు విసిరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షాల ఇంటికి నేరుగా తలుపు తీసుకొని వెళ్లగలిగే వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక సీఎం రమేష్ అని అటువంటి వ్యక్తిని మనం గెలిపించుకుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసినటువంటి పరిశ్రమలు గాని అభివృద్ధి గాని ఏదైనా మనం సాధించుకోవచ్చుని అన్నారు. కనుక ఉమ్మడి కూటమిలో భాగంగా బిజెపి తరఫున అనకాపల్లి ఎంపీగా పోటీ చేయుచున్న సీఎం రమేష్‌కి కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్, టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, డా. నారాయణరావు, సూరే సతీష్, జనసేన పార్టీ నాయకులు విల్లూరి హరికృష్ణ, మళ్ల శ్రీను, దూలం గోపి, బిజెపి నాయకులు కొణతాల అప్పలరాజు, 18, 19, 27 వార్డుల తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జయహో బిసి కార్యక్రమం పాల్గొన్న టిడిపి అభ్యర్థి కోండ్రు మురళీమోహన్

విశాలాంధ్ర-రాజాం : రాజాం మున్సిపాలిటీ పరిధిలో 10వ వార్డు కొండకవీధిలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్నటువంటి జయహో బీసీ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంది సూర్య ప్రకాష్, పొట్నూరు లక్ష్మణరావు, పొట్ల చిట్టిబాబు, గురువాన నారాయణరావు, టంకాల కన్నం నాయుడు, మరిపి జగన్ మోహన్ రావు, కాటం శ్రీనివాసరావు, పందు, తదితరులు పాల్గొన్నారు.